

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 24 జూలై 2025 8 పేజీలు




### ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి

# ఎనలేని కృషి

## - ఆర్మూర్ ఆర్టీసీ ప్రాంగణంలో సంబరాలు

## - జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆర్మూర్ ప్రయాణ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్నారని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని (మిగతా 2లో)





### పర్యావరణ పరిరక్షణకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యోగ భవన్ ఆవరణలో పర్యావరణ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రం లోని యోగ భవన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ పాల్గొని చెట్లు నాటారు . ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి (మిగతా 2లో)

### నిజామాబాద్ జిల్లాకు

# కొత్త రైల్వే లైన్ మంజూరు

## - ధర్మపురి అరవింద్‌కు లేఖ ద్వారా తెలియజేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**సూర్య - మోపాల్**

జిల్లాలో రైల్వే సౌకర్యాలు విస్తరణకు సంబంధించి మరో ప్రాజెక్టుకి ముందడుగు పడింది. గత రెండేళ్లుగా అర్మూర్ మీదుగా పఠాన్ చెరు - ఆదిలాబాద్, మధ్య కొత్త రైల్వే లైన్ వేయాలని నిజామాబాద్ ఎంపీ అరవింద్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని పలు మార్లు కోరిన విషయం తెలిసిందే, తాజాగా ఈ ప్రాజెక్టు మంజూరైందని రైల్వే మంత్రి వైష్ణవ్, ఎంపీ అరవింద్‌కి లేఖ రాసారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నారని, డీపీఆర్ పూర్తియిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామణి మంత్రి లేఖలో పేర్కన్నారు. కాగా తన విజ్ఞాప్తికి సానుకూలంగా స్పందించి, ఉత్తర తెలంగాణలో ముఖ్యమైన నూతన రైల్వే లైన్ మంజూరు చేసినందుకు ఎంపీ అర్వింద్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.





### అక్రమ వ్యాపారాలను

# సాగనివ్వా..

## - ఎదిరించలేక సన్నాసి రాజకీయం చేస్తుండ్రు..

## - ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**సూర్య. ఆర్మూర్**

ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్మూర్ ప్రాంతంలో చీకటి వ్యాపారాన్ని నిరోధిస్తానని స్పష్టం చేశారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు. దోపిడీలు, కబ్జాలు, రౌడీయిజం లేకు ండా చేసి చూపిస్తానని హెచ్చరించారు.కుల సంఘాలకు సహకరిం చడం లేదని కొందరు తనపై అబద్ధాలు చెప్పి ప్రజలను (మిగతా 2లో)

### దేవునిపల్లి ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారికి

# షోకాస్ నోటీసులు జారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇట్టి ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి నందు వైద్యాధికారి, డిప్యూటీ డిఎం హెచ్ఓ దోమకొండ హాజరు లేనందున వారికి శోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలం వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు, ఆస్పత్రిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి వైద్య సేవల కోసం వచ్చిన రోగులకు అన్న ఏమైనా వైద్యసేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి

(మొదటి పేజి తరువాయి)

అమలులోకి తెస్తూ మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతి కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని వివరించారు. ప్రయాణ చార్జీల రూపంలో 6680 కోట్ల రూపాయలు మహిళలకు అదా అయిందని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టిసి సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణం చేస్తున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు లేకపోలేవని అభిప్రాయపడ్డారు. నిజామాబాద్ రీజియన్ పరిధిలోని కొత్తగా 141 బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమత ులను ప్రధానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ సిబ్బందిని ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్, ఆర్టిసి రీజినల్ మేనేజర్ జోత్స్న, ఆర్మూర్ డిపో మేనేజర్ రవికుమార్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ పక్కాగా అమలు కావాల్సిందే

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - ప్రభుత్వ పాఠశాలలు, పీ.హెచ్ సీ, ఎరువుల గోడౌన్ తనిఖీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా డైట్ ప్లాన్ ను అనుసరిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూళ్లను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ విషయమై ప్రశ్నించారు. ప్రతీ రోజు డైట్ ప్లాన్ ప్రకారం పిల్లలకు భోజనం అందించేలా చూడాలని, పూర్తి స్థాయిలో మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని హెచ్.ఎంలు సమ్మిరెడ్డి, నిజాముద్దీన్ లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న తుది దశ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్



విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన విద్యా బోధన జరగాలన్నారు. అనంతరం కలెక్టర్ ఏర్గట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు సందర్శిస్తారు, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఇమ్యూనైజేషన్, రక్త పరీక్షలు, టీ.బీ ముక్త్ భారత్ తదితర కార్యక్రమాల అమలు తీరు, పీ హెచ్ సీ పరిధిలో వైద్య శిబిరాల నిర్వహణ వివరాలు పరిశీలించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల తోడ్పాటుతో పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని అన్నారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హితవు పలికారు. గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి తగు చికిత్సలు చేయాలని సూచించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాగా, ఏర్గట్ల సొసైటీ ఎరువుల గిడ్డంగిని సందర్శించిన కలెక్టర్, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఇప్పటివరకు ఈ వానాకాలం సీజన్ పంటలకు సంబంధించి రైతులకు పంపిణీ చేసిన ఎరువుల నిల్వల రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, సజావుగా ఎరువులు పంపిణీ అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి శివరామకృష్ణ, స్థానిక అధికారులు ఉన్నారు.

## టీజీ ఆర్టీసీలో 200 కోట్ల మహిళా ప్రయాణికులు 6700 కోట్ల రూపాయలు ఆదా

**- జిల్లా కలెక్టర్ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా కామారెడ్డి జిల్లాలోతెలంగాణ ఉచిత బస్సు ప్రయాణం లొ ప్రయాణించిన 200 కోట్ల మహిళా ప్రయాణికులు, సుమారు 6700 కోట్ల రూపాయలు తేది 23జూలై 2025 నాటికి ఆదా చేసుకున్న సందర్భంలో ఈ రోజు కామారెడ్డి బస్సు స్టేషన్ లొ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిధి గా విచ్చేసి, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం గురించి మాట్లాడారు. ఈ కార్య క్రమం లొ జిల్లా %ాజూ% రాజేష్ చంద్ర, %ూూా% కుమారీ చైతన్య రెడ్డి. ఆర్డిఓ వీణ మరి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం లొ %ణవీ% కరుణ శ్రీ కామారెడ్డి గారి అధ్యక్షత వహించారు. మరియు ఈ కార్యక్రమం లొ డిపో సూపెర్వైసోర్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం లొ రోజు ఉచిత ప్రయాణం చేసే మహిళా ప్రయాణికురాలకు బహుమతుల తో పాటు శాలువా తో సన్మానించారు. స్కూల్ విద్యార్థుల చే ముగ్గుల పోటీలు నిర్వహించి%అ% బహుమతులు ప్రదానం చేసినారు. వీటి తో పాటు ఆరు స్పెషల్ టూర్ ప్యాకేజీ కర పత్రాలను ఈ సందర్భంగా జిల్లా లోకి, విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ ఎస్పీ చైతన్య రెడ్డి డిపో మేనేజర్ కరుణశ్రీ ఆర్డీవో టి జి ఎస్ ఆర్ టి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మెడికల్ ఆఫీసర్ ఇతర సిబ్బంది హాజరును పరిశీలించారు.పి హెచ్ సి అందిస్తున్న వైద్య సేవలగురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఆరోగ్య కేంద్రానికి ఎంత మంది రోగులు సందర్శిస్తున్నారో సరిపడా ఔషధాలు అందుబాటులో ఉన్నాయ లేదా అని ఆరా తీశారు. అలాగే ఇమ్యు నైజేషన్, రక్త పరీక్షలు, టిబి తదితర కార్యక్రమాల అమలు తీరు గురించి పీ హెచ్ సి పరిధిలో వైద్య శిబిరాల నిర్వాణ వివరాలు పరిశీలించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి స్వచ్ఛంద సంస్థలు దాతల తోడ్పడుతో పోషన్ కిట్లు అందించేలా చొరవచూపాలని తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. మరియు గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన వారికి తగు చికిత్సలు అందించాలని, వర్షాకా లంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరము ఏర్గట్ల సొసైటీ ఎరువుల గిడ్డంగిని సందర్శించి కలెక్టర్ ఎరువుల స్టాకులు పరిశీలించారు.ఈ వానాకాలం సీజన్ పంటలకు సంబంధించిన రైతులకు పంపిణీ చేసిన ఎరువులు నిలువలను, రికార్డులను తనిఖీ చేశారు. అలాగే రైతులకు సరిపడా ఎరువులు ఉన్నాయని ఎరువులు ప్రణాళిక బద్ధంగా పంపిణీ అయ్యేలా కృషి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి శివరామకృష్ణ, స్థానిక అధికారులు ఎంపీడిఓ, తాహసిల్దార్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగారాష్ట్ర స్థాయి యోగ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన రెడ్డి పెట్ తాండా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి గంగావత్ సందీప్, స్పోర్ట్స్ కోటాలో బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం జరిగిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగ పరిషత్ అధ్యక్షులు గురూజీ రామ్ రెడ్డి,కార్యదర్శి రఘుకుమార్ సురేందర్ వెంకటేశం సిద్దా గౌడ్ ఎల్లయ్య రాజు హిమబిందు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ పాల్గొని చెట్లు నాటారు . ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి గారు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగారాష్ట్ర స్థాయి యోగ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన రెడ్డి పెట్ తాండా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి గంగావత్ సందీప్, స్పోర్ట్స్ కోటాలో బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం జరిగిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించి అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో యోగ పరిషత్ అధ్యక్షులు గురూజీ రామ్ రెడ్డి గారు, కార్యదర్శి రఘుకుమార్ సురేందర్ వెంకటేశం సిద్దా గౌడ్ ఎల్లయ్య రాజు హిమబిందు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలను సాగనివ్వా..

(మొదటి పేజి తరువాయి)

తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. కొందరు మళ్లీ గతంలో చేసిన విధంగా ఆర్మూర్ లో అరాచకాలు సృష్టించడానికి అధికార ముసుగులో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వాటిని ధీటుగా ఎదుర్కొని వారిని కనిపించకుండా చేస్తానని హెచ్చరించారు. నన్ను నేరుగా ఎదుర్కొనలేక కొందరు సన్నాసి రాజకీయం చేస్తూ కుట్ర పన్నుతున్నారని ఘాటుగా విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నేను అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానన్నారు. కొందరు అధికార పార్టీ ముసుగులో ఆగడాలు మొదలుపెట్టారని ఆరోపించారు. అలాంటి వారిని ఆర్మూర్ ప్రాంత ప్రజలు ఎవరు నమ్మవద్దని కోరారు. గత పది సంవత్సరాల పాలన ఏ విధంగా ఉందో ఈ 18 నెలల పాలన ఏవిధంగా ఉందో ప్రజలు గమనించాలని సూచించారు.నియోజకవర్గంలోని 90 గ్రామాల ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కుల మతాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం ఐలాపూర్ లో హాస్టల్, నందిపేట్ మండల్ లో ఆసుపత్రి, డొంకేశ్వర్ మండల్ లో కాలేజ్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఆర్మూర్ లో రెండు కోట్ల తో టూరిజం డెవలప్మెంట్ నిధులతో అభివృద్ధి చేస్తానన్నారు. ఏమైనా ఉంటే ఎన్నికల్లో కొట్లాడుదాం. అభివృద్ధి విషయంలో ప్రజల మెప్పు పొందుతూ ముందుకు సాగుదామని ఆయా పార్టీలకు సలహా ఇచ్చారు.

# ప్రభుత్వ దవాఖానలో మోరాయించిన లిఫ్ట్

**- భయాందోళనలో రోగులు.**

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జిల్లా జనరల్ ఆసుపత్రిలోని లిఫ్ట్ మోరాయించింది. బుధవారం ఉదయం దవాఖనలో పై అంతస్తుల నుంచి రోగులు, వారి బంధువులు లిఫ్ట్ లో కిందికి వస్తుండగా అర్ధంతరంగా నిలిచిపోయింది. దాదాపు 15 మంది లిఫ్ట్ లో ఉండడం, అది మధ్యలో ఆగిపోవడంతో వారు ఆందోళనకు గురయ్యారు. ప్రాణం కాపాడుకునేందుకు వచ్చిన రోగులకు ఊపిరి పోయేంత పని అయిందని భయందోళనకు గురయ్యారు. దావాఖనలో సెక్యూరిటీ, లిఫ్ట్ విభాగాలను పర్యవేక్షించాలసిన సిబ్బంది లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తి%శీ%ది. లిఫ్ట్ బాయ్ లు లేకుండానే లిఫ్ట్ లో ప్రయాణిచడంతో ఈ పరిస్థితి తలెత్తి%శీ%దని రోగులు ఆరోపించారు. రోగుల అర్తనాదాలతో అప్రమత్తమైన సిబ్బంది అష్ట కష్టాలు పడి సమస్యను పరిష్కరించారు. ప్రభుత్వ దావఖాన పాలన అత్యవస్థంగా ఉందని, పట్టించుకునే నాథుడే కారువయ్యారని రోగులు ఆరోపించారు.



# కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

## - ది TUCI డిమాండ్ - ఈనెల 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు

**సూర్య ఇందూర్**

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లిలోని శ్రామిక భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, జిల్లాల్లో సంఘటిత, అసంఘటిత కార్మికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికుల కు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. అతి తక్కువ వేతనాలు కూడా, నెలల తరబడి జీతాలు పెండింగులో పెట్టడం కార్మికులను హింసించడమే అవుతుందన్నారు. జీతాలు, ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్. తదితర చెల్లింపుల గురించి కార్మికులు అడిగితే పనిలో నుండి తొలగిస్తామని బెదిరించడం నిత్యకృత్యమైందన్నారు. మున్సిపల్, కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్, గ్రామపంచా




యతీ, మిషన్ భగీరథ, హాస్పిటల్, ఆశ అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు మరియు ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం మరియు ఏజెన్సీల కాంట్రాక్టర్లు తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు. జీతాల్లో అక్రమ కోతలు, పనిభారం పెంచారు. గ్రామ పంచాయతీ, ఆటో, హమాలీ కార్మికులకు, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందికి సామాజిక భద్రతను కల్పించాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికి సుదీర్ఘ కాలంగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండి యా (TUCI) రాష్ట్ర వ్యాపి తంగా కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని ధర్నా లు, ర్యాలీలు, ఆందోళనలను నిర్వహించింద న్నారు. ఈనెల 31న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగం గానే ఈ నెల 31న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లాలోని కార్మిక వర్గానికి పిలుపుని చ్చారు. ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా కోశాధికారి పి.సాయరెడ్డి, జిల్లా నాయకులు మురళి, లింగం, రవికుమార్, రెహనా, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప గుడిలో ప్రత్యేక పూజలు మాజీ జెడ్పిటిసి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఒకరోజు ముందే కేటీఆర్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప గుడిలో పూజలు. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్ర ంలోని అయ్యప్ప ఆలయంలో బుధవా రం ఒకరోజు ముందుగానే కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సదాశివ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి కామారెడ్డి మార్కెట్ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా యువతకు ఉపాధి కల్పించడంలో గత 10 ఏళ్లు కేటీఆర్ చేసిన కృషి మరువలేని అన్నారు ఆయన ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు బ్రతకాలని వారు కోరారు ఎన్నో ఐటి కంపెనీలను తెచ్చి హైదరాబాదును అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ కె దక్కుతుందన్నారు అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణానికి కృషి చేసి గురుస్వామి రాజు పూజారి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటితేనే రేపటి భవిష్యత్తు

## - ఎంపీడీవో తిరుమల వెల్లడి

**సూర్య మోర్తాడ్**



ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఒక మొక్క నాటాలని, అయితే నే రేపటి తరానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల అన్నారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న అయ్యప్ప గుడి ఆవరణలో బుధవారం 2 వందల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేసి అనంతరం పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుమల మాట్లాడుతూ, ఈసారి మండలంలోని అన్ని గ్రామా ల్లోనూ అధిక సంఖ్యలో మొక్కలు నాటాలనే లక్ష్యంగా నిర్ణయించుకున్నా మని అన్నారు. రోజు రోజుకీ వృక్షాల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఆక్సిజన్ సిలిండర్ వెంటపెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిస రిగా ఒక మొక్క నాటాలని దాన్ని దత్తత తీసుకొని పెంచే ప్రయత్నం చేయ డం ద్వారా నాటిన మొక్కలను సంరక్షించుకునే అవకాశం ఏర్పడుతుంద న్నారు. అంతే కాకుండా ప్రతి ఇంటికి ఒక చెట్టు ఉండేలా చూసుకోవాలని కోరారు. ఇలా కార్యక్రమాలను అమలు చేస్తేనే భవిష్యత్ తరాలకు పరిశుద్ధమైన ఆక్సిజన్ లభిస్తుందని, లేని పక్షంలో ప్రస్తుతం తాగునీరు కొనుక్కున్న ట్లుగా రేపటి రోజున ఆక్సిజన్ కూడా కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుం దని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది నిర్ణయించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్, ఏపీవో శకుంతల, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సైఫుద్దీన్ తో పాటు సిబ్బంది, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ సమాఖ్యలో సమావేశం

**సూర్యరాజంపేట**



రాజంపేట మండల మహిళ సమాఖ్యలో సమావేశం జరిగింది మండలంలోని అన్ని గ్రామ సంఘా ల పరిధిలో గల చిన్న సంఘాలు సక్రమంగా సమావేశాలు నిర్వహి ంచి పుస్తక నిర్వహణ చేసుకోవాలి. సంఘం నుండి తీసుకునే ప్రతి అప్పు కూడా ఆదాయ అభివృద్ధికి వినియోగించాలి ఎవరైనా సభ్యులు మొం డి బకాయిగా ఉన్న వారినుండి రికవరీ చేయించాలి. మహిళా శక్తి కార్యక్ర మంలో భాగంగా చిన్న సంఘ సభ్యులకు రెండు లక్షల బ్యాంకు అప్పు నిలువ ఉన్నవారికి మళ్ళీ కొత్తగా ఇవ్వడానికి బ్యాంకు సిద్ధంగా ఉందని తెలిపారు. సంఘంలో లేని సభ్యులను సంఘాలలో చేర్పించడం, న్యూ ఎంటర్ప్రైజెస్ పెరటి కోళ్ల పెంపకం చేపల పెంపకం గేదెల కొనుగోలు గురి ంచి సమావేశంలో తెలపడం జరిగింది బ్యాంకు లింకేజీ 26సంవత్స రానికి 493సంఘాలు 27 కోట్ల 83లక్షలు టార్గెట్ ఇవ్వడం జరిగింది ఇప్పటి వరకు 89 సంఘాలు 7.26 కోట్లు ఇవ్వడం జరిగింది పోయిన ఇయర్ లొ 100% రికవరీ రావడానికి సాధించడానికి అందరు చాలా కృషి చేశారు స్కూల్ యూనిఫామ్ టీచ్చింగ్ గురించి సభ్యులకు అవగాహనా కల్పించడం జరిగింది.రెండు జతల యూనిఫామ్ స్కూల్స్ కు అందజేయడం జరిగింది. మానవ అక్రమ రవాణా మహిళలపైన లైంగిక దాడులు నివారణ వివరిం చడం జరిగింది డీపీఎం సురేష్ డీపీఎం ఫైనాన్స్ రాజయ్య హాజరు కావ డం జరిగింది చిన్న పిల్లలకు పోషణ మరియు వ్యాధులు రాకుండ తీసుకునే జాగ్రత్తలా గురించి వివరించారు. రాజయ్య సార్ మాట్లాడుతూ అన్ని ఆర్థిక లావాదేవీలు అన్ని సక్రమంగా చేయాలనీ తెలిపారు.ఈ సమావేశంలో మం డల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్. లక్ష్మి ఏపీఎం సాయి లు.సీసీలు శ్రీనివాస్ సాయిలు, భాగయ్య,రమేష్, స్వామి,అకౌంటెంట్ ప్రశాంతి, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

## - జిల్లా సహకార అధికారి

**సూర్య- బిక్కనూర్**



రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్ చెప్పారు. బుధవారం మండలం లోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ గోదాంలో ఉన్న ఎరువులను పరిశీలించారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని, యూరియా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిపడా గోదాంలో ఉంచాలని సంఘ కార్యదర్శికి సూచించారు. ఎరువుల రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి సురేష్,సంఘ సీఈఓ మోహన్ గౌడ్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న భాస్కర్ రెడ్డి

**సూర్య -బాన్సువాడరూరల్**



ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్ , రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు పోచారం భాస్కర్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. బుధవారం బాన్సువాడ లోని పోచారం సగృహంలో తల్లిదండ్రులు శ్రీని వాస్ రెడ్డి పుష్పల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకు న్నారు. తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, ఎజాజ్ తదితరులు ఉన్నారు.

# పండరిపూర్ మహారాజులకు సన్మానం

**సూర్య-బాన్సువాడరూరల్**



మేరు సంఘం ఆధ్వర్యంలో ఏడు రోజులుగానిర్వహిస్తున్నటువంటి అఖండ హరినామసప్త గులాల్ భజన ముగింపు కార్యక్రమంలో పండరీపూర్ మహారాజులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. బుధవారం మేరు సంగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నేతలు పాలుపంచు కున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొత్తకొండ భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్ చీకట్ల రాజు గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య- బిక్కనూర్**



జిల్లా ఈ పంచాయతీ ఆపరేటర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ కు బుధవారం మండల కేంద్రం లోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈ పంచాయతీ ఆపరేటర్లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ వేతనాలు చెల్లించాలని, వేతనాలను 3 వేల 250 రూపాయలు తగ్గించి ఇవ్వడం వల్ల ఆపరేటర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారని, పూర్తి వేతనం చెల్లించాలని, పంచాయితీ ఆపరేటర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీనీ అనుసంధానం చేసి, ఇన్సూరెన్స్,ఈపీఎఫ్ చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినోద్ పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈ పంచాయతీ ఆపరేటర్ల సంఘ అధ్యక్షులు శంకర్,జిల్లా కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి,వెంకటేష్,ప్రశాంత్,అనిత, రేష్మ,వరుణ్ ,మురళి, సందీప్, భరత్,రజినీకాంత్ పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రసాద్ సూర్య బాన్సువాడ**



రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల వర్క్ షాప్ మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ అన్నారు. బుధవారం బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్త పనిచేయాలని కోరారు జెడ్పిటిసి ,ఎంపీటీసీ స్థానాలను అత్యధికంగా గెలిపించుకొని పార్టీ సత్తాచాటాలన్నారు. కార్యక్రమ ంలో మండల ప్రబారి చీదర సాయులు, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీని వాస్, జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ , పార్టీ పట్టణ అధ్య క్షుడు కోణాల గంగారెడ్డి,మండల కన్వీనర్ దర్జీ మహేష్ సీనియర్ నాయ కులు శ్రీనివాస్ రెడ్డి మరియు అక్కం గారి దత్తు, నాగరాజు ,సాయిరెడ్డి సంతు పటేల్, సంజీవ్ ,సురేష్ సందీప్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై తహసీల్దార్ వినతిపత్రం

**సూర్య రాజంపేట**

ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ TSU TF జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు డిమాండ్ చేశారు. USPC రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజంపేట మండల MRO గారికి వినతి పత్రం ఇస్తూ నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టుల ను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయు ల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని,



ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహారించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో USPC జిల్లా నాయకులు నీరడి నారాయణ ,విట్టల్ పాల్గొన్నారు.

## న్యాయవాద పరిషత్ ఆధ్వర్యం లో బాలగంగాధర్ తిలక్ జయతి

**సూర్య ఇందూర్**



బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో నగరంలోని తిలక్ గార్డెన్ లో గల బాల గంగాధర్ తిలక్ విగ్రహానికి న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా న్యాయవాద జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ స్వయం పాలన కోసం భారత స్వతంత్ర ఉద్యమంలో దేశభక్తి జాతీయ బావని పెంపొందించడం కోసం కృషి చేశారని స్వరాజ్యం నా జన్మ హక్కు అనే నినాదంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన పత్రికల ద్వారా స్వతంత్ర ఉద్యమాన్ని నిర్వహించారని ముఖ్యంగా సమాజంలో స్వదేశీ ఉద్యమాన్ని జాతీయ సమైక్యత కోసం అందరిని ఏకతాటి తీయడం సామూహిక గణేష్ ఉత్సవాలను కూడా నిర్వహించి జాతీయ భావాన్ని ఐక్యమత్యాన్ని నెలకొల్పేందుకు తీవ్రంగా కృషి చేశారు పేర్కొన్నారు కార్యక్రమంలో పరిషత్ న్యాయవాదులు రాజ్కుమార్ సుబేదార్ నారాయణ దాస్ వసంతరావు కోటేశ్వరరావు కేశవరావు భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**సూర్య -నసురుల్లాబాద్** .



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యరుథల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. బుధవారం నస్రుల్లాబాద్ మండల పార్టీ కార్యాలయంలో మండల బి ఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడు తూ పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు . కెసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని కార్యక్రమంలో నాయకు లు గుడిసెల నరసింహులు గౌడ్, తెకుర్ల సాయిలు, వెంకట్ సార్, అల్లా రాములు, గంపల శంకర్ మోసిన్ లక్ష్మణ్ రాజు రమేష్ , సాయిలు, రేహాన్ ,గంగాధర్ , సాయిబాబా, రమేష్ ,శివసూరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంపుర్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**సూర్య పిట్లం**



పిట్లం మండలం రాంపూర్(కలాన్) గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాం రెడ్డి మాట్లాడుతూ...జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేంగారం లక్ష్మయ్య,కటేపల్లి రాజు, లింగారెడ్డి, జలంధర్ గౌడ్,జంబూ రెడ్డి,పెద్ద బోయిన లక్ష్మయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్**

**సూర్య వేల్పూర్**



భారతీయ జనతా పార్టీ మండల కార్యాశాల సమావేశం బుధవారం వేల్పూర్ మండల కేంద్రంలో సమావేశాన్ని మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్ అధ్యక్షతన నిర్వహించారు. శుక్రవారం దేవి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండల కార్యశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ప్రబారి మూల్గె మహిపాల్, బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మోహన్ పాల్గొన్నారు .అనంతరం మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్ మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి స్థానాలు కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని వారు చెప్పారు. భారతీయ జనతా పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త ఒక ఛాలెంజ్ గా తీసుకొని స్థానిక సంస్థలో గెలుపు దిశగా పని పనిచేసే వేల్పూరు మండలంలోని అన్ని స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుని రాష్ట్రంలో ముందంజలో ఉండాలని కోరారు. గత 18 నెలల కాంగ్రెస్ పరిపాలనలో మరియు 10 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు.స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఈ పది సంవత్సరాల పరిపాలనలోచేసిన పథకాలు ప్రజల్లోకి గడప గడపకు చేర్చాలని కార్యకర్తలకు సూచించారు.పార్లమెంట్ సభ్యులైన ధర్మపురి అరవింద్ సాధించిన ప్రగతి ప్రతి గ్రామంలో వివరించాలని తెలిపారు ఈ తెలంగాణలో గత పది సంవత్సరాల్లో లక్షల కోట్లతో అభివృద్ధి పనులను చేశామని గుర్తు చేశారు.గత పది సంవత్సరాల పరిపాలనలో టిఆర్ఎస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని ఇప్పుడున్న స్థానిక కాంగ్రెస్ సంవత్సరం నర పరిపాలనలో నియోజకవర్గంలో ఏం అభివృద్ధి సాధించారో చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో ఉన్న ప్రతీ కార్యకర్తలు స్థానిక సంస్థల దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీకి మంచి వాతావరణం ఉందన్నారు. గ్రామ మండల జిల్లా స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్దారి నవీన్,స్థానిక ఎలక్షన్ ఇంచార్జి నోముల నర్సారెడ్డి జనరల్ సెక్రెటరీ పెద్దోళ్ల నాగేష్, మండల ఉపాధ్యక్షులు రాజగంగారం కార్యదర్శి సతీష్ తీగల మోహన్ ,బాస గంగాధర్, రాజారెడ్డి నోముల రమేష్ మాజీ మండల అధ్యక్షుడు ఏలేటి రమేష్ రెడ్డి జె కృష్ణారెడ్డి డాక్టర్ ప్రసాద్ ఎక్స్ ఎంపిటిసి రవి పోతుల బాలకిషన్ లక్కోరా శ్రీనివాస్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్లను సందర్శించిన DIO

**సూర్య పిట్లం**



పిట్లం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మద్దెలచెరువు, రాంపూర్ సబ్ సెంటర్లను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.విద్య సందర్శించారు. ఆయా సబ్ సెంటర్లలో నిర్వహిస్తున్న వ్యాక్సి నేషన్ టీకాల ప్రక్రియ వివరాలను సిబ్బందిని అడిగి ఆరా తీశారు. సమయానుసారం చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

## మండలంలో విద్య సంస్థల బంధు విజయవంతం

**సూర్య- బిక్కనూర్**



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ విద్యార్థి మోర్చా మరియు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ మండలంలో విజయవంతమైందని, భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ చెప్పారు. మండలంలోని జంగంపల్లిలో తెరచి ఉన్న విద్యా సంస్థలను మూసి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగులో ఉన్న స్కాలర్షిప్ లను,ఫీజ్ రీయింబ ర్స్మెంట్ లను విడుదల చేయాలని, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాజు,భాను,వంశీ రాజు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**సూర్య రెంజల్**



రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలో బిజెపి యొక్క సత్తాను చాటాలని ఎన్నికల ఇంచార్జ్ మున్సిపల్ ఫోర్ లీడర్ స్రవంతి రెడ్డి అన్నారు. రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి యొక్క సత్తాను చాటాలని ఆమె అన్నారు. బిజెపి నాయకులు, శక్తి కేంద్రాల ఇన్చార్జులు, కార్యకర్తలు సైనికు ల్లాగా పని చేయాలన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో సమయంలో పార్టీ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ, ముందుకు వెళ్లి విధి విధానాలపై దిశా నిర్దేశం చేపట్టారు. పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రచ్చ సుదర్శన్, మాజీ జెడ్పిటిసి విజయ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, ప్రధాన కార్యదర్శులు రాజు, ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు గోపికృష్ణ, రాజు, నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ విజేతకు సత్కారం

**సూర్య రెంజల్**



జాతీయస్థాయి నెట్ బాల్ లో విజేతగా నిలిచిన విద్యార్థికి ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కారం చేపట్టారు. బుధవారం రెంజల్ మండలంలోని తాడి బిలోలి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివినటువంటి పూర్వ విద్యార్థి అరవింద్ ఈనెల 18- 19 తేదీన తమిళనాడులోని నమ్మకల్క లో జరిగిన జాతీయ స్థాయి నెట్ బాల్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మూడవ స్థానాన్ని పొందడం హర్షనీయమన్నారు. అరవింద్ రాబోయే రోజుల్లో క్రీడా పోటీల్లో మంచి ప్రతిభను కనబరచాలని, అభినందించారు. ఈ సత్కర కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చుక్కాపూర్ లో వనమహోత్సవం

**సూర్య రాజంపేట**



దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఆదేశం ప్రకారం వనమహో త్సవం సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మేడి సుబాబుల్ మర్రి వేప తులసి పలు రకాల 80 మొక్కలు నాటడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఈఓ ప్రభు రాంచంద్రం జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కమిటీ సభ్యులు లక్ష్మీరాజం రాజిరెడ్డి దేవయ్య ఆంజనేయులు శంకర్ గౌడ్ బాల్రెడ్డి యాదగిరిరెడ్డి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయం

**- చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం స్ఫూర్తిదాయకం**

**- అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)ఆధ్వర్యం లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలో 2306 యూనిట్ల రక్తాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను ఈరోజు కలెక్టరేట్లో కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,అధ్యక్షులు జమీల్ హైమద్ లు కలిసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును జిల్లా కలెక్టర్ ద్వారా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర



వ్యాప్తంగా 10,000 మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని కామారెడ్డి జిల్లాలో 100 పైగా చిన్నారులు ఈ వ్యాధితో ఉన్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాల నిర్వహించి దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కినందుకు జిల్లా కలెక్టర్ అభినందించడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో తలసేమియా చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు ఇంతటి విజయాన్ని సాధించిన కామారెడ్డి రక్తదాతల సభ్యులు డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్,వెంకటరమణ,డాక్టర్ పట్ల అనిల్ కుమార్ లను అభినందించడం జరిగింది. ఈ విజయానికి రక్తదాతలకు, మీడియా ప్రతినిధులకు, సహకరించిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తులు ఆహ్వానం..!

**- ఆర్డిఓ పార్థసింహారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుండి, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద ఆర్థిక సహా యం పొందుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఎల్లారెడ్డి ఆర్ డి ఓ పార్థసింహారెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ. ఆర్థికంగా బలహీనమైన కుటుంబం లో ప్రధాన పోషణ కర్త వ్యక్తి మృతి చెందినప్పుడు, ఆ కుటుంబానికి ఒక్కసారి గా ఆర్థిక సహాయం అందించడం పథక లక్ష్యం. కుటుంబానికి 20,000/- ఆర్థిక సహాయం అందించబడుతుంది. మృతుని వయస్సు 18 నుండి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. . మృతి 12 ఏప్రిల్ 2017 తర్వాత మృతి చెంది ఉండాలి. అటువంటి పరిస్థితుల్లో మిగిలిన కుటుంబ ప్రధాన పోషణ కర్త దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత ప్రమాణాలు ప్రకారం తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. కుటుంబ ప్రధాన పోషణ కర్త మృతి చెందిన కుటుంబాలకే పథకం వర్తిస్తుంది. ఇప్పటికే అపద్బంధు పథకం ద్వారా సహాయం పొందిన కుటుంబాలు కూడా ఈ పథకానికి అర్హులు అని తెలిపారు. దరఖాస్తు తో పాటు ఈ పత్రాలు సమర్పించాలి. మృతుని మరణ ధృవీకరణ పత్రం.తెల్ల రేషన్ కార్డు, దరఖాస్తు దారుడి ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు. మృతుని వయస్సు రుజువు పత్రం, ఐకెపి నుండి నిరభ్యంతర ధ్రువ పత్రం, దరఖాస్తులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయానికి సమర్పించాలని ఆర్డీవో పార్థ సింహారెడ్డి తెలియజేశారు.

## స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

**- భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు. నాగేల్ల సాయికిరణ్**



**సూర్య బీర్కూర్**

రాబోవు స్థానిక ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికలలో బీర్కూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని నాగేల్ల సాయికిరణ్ తెలియజేశారు. బుధవారం స్థానిక నాయకులు కార్యకర్తల మండల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాలు అలాగే జడ్పిటిసి స్థానాన్ని భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవాలని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడు లాగా పార్టీ కోసం పని చేస్తూ ముందుకు సాగాలని తెలియజేశారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేసి పార్టీ నుండి పోటీ చేసే నాయకులకు అన్ని విధాలుగా సహకారం అందించాలని అభ్యర్థులు గెలిచేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి యోగేశ్వర్, భారతీయ జనతా పార్టీ నాయకులు బిరుగొండ, బసవరాజ్, హనుమన్లు, రమేష్ తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కు యుఎస్ పి సి వినతి పత్రం

**సూర్య బాల్కొండ /ముప్కాల్:**



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమే రకు (యూఏస్ పి సి)ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ముప్కాల్ మండల ఆధ్వర్యంలో ముప్కాల్ మండల తాసి ల్దార్ ముంతాజుద్దీన్ కు బుధవారం మెమోరండం ఇవ్వడం జరిగింది. యూఎస్పిసి నాయకులు ఓ రమేష్ , ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సర్వీస్ సమస్యలను మరియు ఆర్థిక మైన సమస్యలను చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉన్నందున వాటన్నిటిని పరిష్క రించాలని ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలి అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలి 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డిఇఓ పోస్టులను మంజూరు చేయా లని పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే ఉద్యోగు లకు పిఆర్సి ఇవ్వా లని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ పిల్లలను వెంటనే చెల్లించాలని 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు ఏ.రఘు గంగాధ ర్ పుట్ట రాజేశ్వర్ డిటిఎఫ్ నాయకులు షేక్ మదర్ దేవ సహాయం నాయ కులు పిల్లి రాజేశ్వర్ సాయిలు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలోని చెరువులు మత్తడి పోయినప్పుడు ఎటువంటి అడ్డుకట్ట వేయరాదు జిల్లా మత్స్యశాఖ అధికారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని సమస్త మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు తెలియజేయునది ఏమనగా చెరువులు మాత్తడి పోయినప్పుడు ఎటువంటి జాలీలు గాని కర్రలు గాని వలలు గాని పెట్టకూడదని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య పరిశ్రమకు సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యక్షులు ఈ విషయమై ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి మీ సంఘం పరిధిలో ఉన్నటువంటి చెరువులు మత్తడి పోయించినప్పుడు ఎటువంటి అడ్డంకులు చేయరాదని లేనియెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు దీనికి మత్స్యశాఖ సంఘ సభ్యులు సహకార సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు మాతో సహకరించాలని కోరుచున్నాము.

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

**సూర్య మాక్లూర్**



ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని గంగారమంద గ్రామానికి చెందిన ధాత్రిక అభినయ్ (20) మంగళవారం గ్రామ శివారులో గల చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యువకుడు ఇంటర్మీడియట్ చదువుకొని ఫెయిల్ అయ్యాడు.తర్వాత చదువుమాని కులీ పని చేసుకునేవాడని,త్రాగుడికి బానిసై, బైక్ కొనివ్వాలని అనగా తర్వాత కొనిస్తామని చెప్పగా మనస్తాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**సూర్య పెద్ద కోడపగల్:**



పేదలకు అండా కాంగ్రెస్ జెండా అని కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్ రావ్ ఆదేశానుసారం బుధవారం కాటేపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డ్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా బిఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డ్ కూడా పేదలకు అందించలేదని అన్నారు. ఆ ప్రభుత్వ హాయంలో కొందరి రేషన్ కార్డ్ లను,మరి కొందరి రేషన్ కార్డ్ లోని కుటుంబ సభ్యుల పేర్ల ను తొలగించారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో నూతన రేషన్ కార్డులతో పాటు పాత రేషన్ కార్డ్ లో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు.రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ రేషన్ కార్డ్ లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పార్టీల కతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇళ్లు లేని ప్రతిపేదవాడికి ఇల్లు మంజూరి చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్య దర్శి బూపల్లి ప్రదీప్,రేషన్ డీలర్ అశోక్ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్ ,నాయకులు డాక్టర్ సంజీవ్ ,మల్లప్ప పటేల్,మొగులా గౌడ్, గంగా గౌడ్,ఇస్మాయిల్ పటేల్ , హన్మండ్లు,సాయిలు, పెంటన్న, యూసుఫ్ పటేల్, హాజీ పటేల్,చాంద్ పాషా,శంకర్, రవి, అశోక్, మొగులయ్య,రాంచందర్, బాల్ రాజ్,గంగారాం,లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో బుధవారం రోజు ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని స్థానిక హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి గాంధీచౌక్ లో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. తమ అభిమాన నాయకుడు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, కాంగ్రెస్ నాయకులు బసవరాజ్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారిని పద్మ బుధవారం తనిఖీ నిర్వహించారు.తొలుత ఆమె పీఏసీఎస్ కార్యాలయంలోని ఎరువుల స్టాక్ రిజిస్టర్,బిల్లు బుక్కులను పరిశీలించారు.రైతులకు ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు.ఆధార్ కార్డ్ ఆధారంగా ఎరువులను విక్రయించాలని సూచించారు.అనంతరం ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లోని ఎరువుల రిజిస్టర్లను పరిశీలించారు.డీలర్లు ఎరువులు,పురుగు మందులు, విత్తనాల స్టాక్ బోర్డులను రైతులకు కనబడే విధంగా ప్రదర్శించాలని సూచించారు.రైతులకు ఎరువులతో పాటు పురుగుల మందులు ఉంచాలన్నారు.అలాగే రైతులకు ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.మండలంలో రైతులకు సరిపడ యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు.

# భారీ వర్షాల కారణంగా రైతులు విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వచ్చే మూడు రోజులు అతి భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యం గా రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని ఎస్ ఈ శ్రావణ్ కుమార్, సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ – కామారెడ్డి కోరారు . రైతులు , వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు . కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు . ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు . తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి TGN-PDCL టోల్ ఫ్రీ నం. 1912 ద్వారా తెలియచేయగలరు.ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/ వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదా లను నియంత్రించవచన్నారు. అలాగే ఇంటి ముం దు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెం ట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుం డా అప్రమత్తం చేయాలనీ కోరుతున్నామన్నారు .ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు , సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. వ్యవసాయ మోటార్లకు , గృహాలలో నాణ్యత గల, అతుకులు (joints ) లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండిలి సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి.



ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు .రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకోకూడదని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి . కావున రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము . విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు. రైతులు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరు చేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. ఎట్టి పరిస్థితుల్లో చేయకూదని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన Tఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

# సాలూరలో ఇసుక పంచాయతీ

**సూర్య బోధన్ రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక డిడి రుసుము లేకుండానే అనుమతులను ఇస్తుంది. సాలూర మండలంలోని తగ్గేలి, మందార్నా గ్రామాలలోని మంజీరా నది నుండి గత వారం రోజులుగా అనుమతులు ఇవ్వడంతో కేవలం పోతంగల్,బోధన్ ఎడపల్లి మండలాల వాహనాలకి అనుమతులు ఇస్తున్నారని సాలూర మండలానికి చెందిన ట్రాక్టర్ యజమానులు, లేబర్లు గత రెండు నెలలుగా ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, వందల వాహనాల తో రోజు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని సాలురా చౌరస్తా వద్ద నిరసన తెలిపి ఇసుక ట్రాక్టర్లను నిలిపివేశారు. బోధన్ రూరల్ పోలీసులు, సాలూర తహసిల్దార్ శశిభూషణ్ అక్కడ చేరుకొని సాలుర మండల ట్రాక్టర్ యజ మానులతో మాట్లాడి వారి సమస్యలను ఉన్నతాధికారులకు వెల్లడించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు ఆందోళన విరమించారు.

# నియోజకవర్గ ప్రజలకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్

## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల గురించి ప్రజల బాధల గురించి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకో వడం కోసం వారి సమస్య ఏదైనా కానీ తనవరకు చేరాలి ప్రతి ఒక్క కార్యకర్త నుంచి మొదలుకొని ప్రతి పేదోడి వరకు తన బాధను చెప్పుకునే విధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ QR కోడ్ ను ఏర్పాటు చేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఆయన మాట్లాడుతూ ఎవరి ఫోన్లో ఐన సరే కెమెరాలో మనం స్కాన్ చేస్తే ఒక ఫామ్ అనేది ఓపెన్ అవుతుందనీ. దాంట్లో మీకు సంబంధించిన సమస్యలు తెలియజేస్తే ఆ సమస్యలు ఎమ్మెల్యే మదన్మోహన్ గారికి చేరు తాయి అలా ఆ సమస్య తీరేవరకు ఆ సమస్యను గురించి ఎమ్మెల్యే మద న్మోహన్ దగ్గర సమస్య రిజిస్టర్ అయి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మద న్మోహన్ చొరవ చూపిస్తారని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తారని తెలిపారు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు తమ బాధలను సమస్యల కొరకు క్యూఆర్ కోడ్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవా ల్సిందిగా ఆయన కోరారు

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

## - బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు

**సూర్య -నసురుల్లాబాద్.**



కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని బిజెపి మండలాధ్యక్షుడు చందూర్ హనుమాన్లు పేర్కొన్నారు. బుధవారం నసురుల్లాబాద్ మండలంలోనీ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చందూరి హనుమాన్లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలన్నారు. నసురుల్లాబాద్ మండలం పరిధిలో ఉన్నటువంటి 19 మంది సర్పంచ్ స్థానాలు, 8 ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పీటీసీ స్థానం నుంచి పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. ఎలక్షన్ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మేనిఫెస్టోను అమలుపరచడంలో విఫలమైందనీ ఆరోపించారు.బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ఓటర్లను కలిసి విజయంసాదిస్తామని ధీ మావ్యక్తం చేశారు. క్రమశిక్షణకు మారుపేరు గల బిజెపి కార్యకర్తలు, ఇప్పుడు నుంచే ఎన్నికలు సంసిద్ధం కావాలన్నారు. కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి మోహన్ రెడ్డి,ఓబీసీ జిల్లాకార్యవర్గసభ్యులు వడ్లసతీష్, ప్రధానకార్యదర్శిలక్ష్మన,మండల ఎన్నికల కన్వీనర్ శంకర్ నాయక్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నాగరాజు, దత్తు, మండల ఉపాధ్యక్షులు శేఖర్,దళిత మోర్చా మండల అధ్యక్షులు కరొళ్ల గంగాధర్, ఓబీసీ మండల అధ్యక్షులు అతుకురు సాయిలు, బూత్ అధ్యక్షులు మండల నాయకులు ,తదితరులు, పాల్గొన్నారు

# శిథిలావస్థలో పల్లె దవాఖాన

## - సొంత ఖర్చులతో అద్దె భవనంలో సేవలు..

**సూర్య- నవీపేట్:**




గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పల్లె దవాఖాన శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడి పడుతూ ప్రమాదకరంగా మారడంతో భయం భయంగా ఆరోగ్య సేవలు అందించాల్సి వస్తుందని వైద్య ఆరోగ్య సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. విషయాన్ని చాలా సార్లు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెల్లిన ఎవరూ పట్టించుకోకపోవడంతో చేసేదేమీ లేక వైద్య సిబ్బంది తమ సొంత ఖర్చులతో అద్దె భవనంలో సేవలందిస్తున్నారు. మండలంలో గల జన్నేపల్లి గ్రామంలో పల్లె దవాఖాన శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందో అనే భయంతో పాటు దవాఖాన చుట్టూ పిచ్చి మొక్కలు మొలవడంతో పాములు, తలుపులు విరిగిపోవడంతో కోతుల ఆరోగ్యం ఉపకేంద్రం లోపలికి ప్రవేశించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని వైద్య ఆరోగ్య సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. ఆరోగ్య సిబ్బందితోపాటు రోగులకు రక్షణ లేకుండా పోయిందని సమస్యను పరిష్కరించాలని చాలాసార్లు అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాకపోవడంతో చేసేదేమీ లేక తమ సొంత ఖర్చులతో పద్మశాలి కమ్యూనిటీ భవనాన్ని అద్దెకు తీసుకొని వైద్య సేవలు అందిస్తున్నామని వాపోయారు. ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో జన్నేపల్లి, నారాయణపూర్, గాంధీనగర్ గ్రామాల నుంచి రోజుకు 25 నుంచి 40 మంది రోగులు వైద్య సేవలను ఉపయోగించుకుంటారని, రోగుల అవసరతలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా పల్లె దవాఖానలను తీర్చిదిద్దుతామనే పాలకుల మాటలు ఆచరణలో కనిపించడం లేదని. ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు దృష్టి సారిస్తుందో అర్థం చేసుకోవచ్చని రోగులు విమర్శలు గుప్పిస్తు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఆసుపత్రి భవనంతో పాటు సిబ్బంది క్వార్టర్లను నిర్మించి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో గల గ్రామాల రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# కేజీబీవీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**సూర్య నిజాంసాగర్**

మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా విద్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. పాఠశాలలో ఆరవ తరగతిలో, ఇంటర్ మొదటి సంవత్సరంలో నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకు డే వేడుకలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సరోజన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు..

# స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలి

## - చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



జిల్లాలోని ఆయా ప్రాంతాలలో కొనసాగుతున్న స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేయాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తూ, చట్టాన్ని ఉల్లంఘించే సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం (%ూజ్రాచీణు ూాష్ 1994 ఖఅ౧ తీబశ్రీవం% 1996)పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని లింగ నిర్ధారణ చేస్తే, పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి సెంటర్ల అనుమతులు రద్దు చేయాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలను ప్రోత్సహించిన వారికి, అందుకు సహకరించిన వారికి కూడా చట్ట ప్రకారం జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని అన్నారు. కాగా, ప్రతి స్కానింగ్ సెంటర్ లో నిర్ణీత రుసుము ను మాత్రమే వసూలు చేయాలని, చార్జెస్ గురించి తెలియజేసేలా పట్టికను ప్రతి సెంటర్లో విధిగా ప్రదర్శించాలని అన్నారు. అబార్షన్ కోసం వాడే ఔషధాలను క్వాలిఫైడ్ డాక్టర్ రిఫరల్ స్లిప్పు లేనిదే మెడికల్ షాపుల్లో విక్రయించకుండా గట్టి పర్యవేక్షణ జరపాలని అన్నారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, అలా చేయని వారికి రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ చేయకూడదని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యల నివారణ కోసం ఉద్దేశించిన చట్టాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ, ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు. ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటీ బచావో బేటి పడావో పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ, మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో, ఆశాలు గృహ సందర్శనలో, ఐకెపి, మెప్మా, డీఆర్డీఏ సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్, లీగల్ సెల్ ప్రతినిధి జి.రవిప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే లక్ష్యం

### బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య -బాన్సువాడ రూరల్.**

మహిళల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలనుప్రారంభిస్తున్నారన్నారు. అందులోభాగంగానే మహిళలకుఉచితబస్సుసౌకర్యాన్నిమహాలక్ష్మి పథకం ద్వారా కల్పించారని, దీనికోసంఇప్పటివరకురూ.6.680 కోట్లుకేటాయించారన్నారు.బుధవారం ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన మహాలక్ష్మిసంబరాలకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడారు. కేవలం ఆధార్ కార్డు ఉంటే మహిళలకు బస్సుసౌకర్యం కల్పిస్తున్నారని,మహిళలకు ఎంతో సౌలభ్యం ఏర్పడిందని ఆర్టీసీకి ఆదాయం కూడా పెరిగిందని అన్నారు. ఒక్క బాన్సువాడ పరిధిలోనే సుమారు 1.63 కోట్ల మహిళలు ఉచిత బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు.



ప్రభుత్వం రూ. 62 కోట్లను చెల్లించిందని అన్నారు. ఈపథకం కర్ణాటక తర్వాత తెలంగాణలోనే అమ ల వుతుందన్నారు. దీనితో పాటు ఉచిత విద్యుత్తు పథకం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, కులగణన దేశంలోనే ప్రథమమని తెలిపారు .సంక్షేమ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు వరుసలో ఉందన్నారు .కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డిపో మేనేజర్ సరితాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, నార్ల సురేష్, నార్ల రవీందర్, అలీబిన్ అబ్దుల్లా, యండి. దావూద్, అజీమ్, రెంజర్ల సాయిలు, ప్రజాప్రతినిధులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 18నెలలుగా పెంచిన పెన్షన్ ఇవ్వక పోవడం బాధాకరం..!

### - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ.

**సూర్య ఎల్లారెడ్డి**



అవయవలోపాలతోఎలాంటిపనులుచేసుకోలేకున్న వారికి, కన్న తల్లిదండ్రులకు, తోడబుట్టిన వారికి, జీవితభాగస్వాములైనవారికి,ఇటు కుటుంబంలో, అటు సమాజంలో వివక్షతకు గురి అవుతున్న వికలాంగులకు ఇచ్చిన హామీలునెరవేర్చక పోవడం బాధాకరం అని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మంథని సామేల్ మాదిగ, బుధవారం సమావేశంలోఅన్నారు వికలాంగులతో తెలంగాణ తల్లి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారుఅధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు,ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని ఇక ప్రజల్లో ఎండగడుతామని పెన్షన్ దారుల అందరికీ అండగా నిలబడుతామని అన్నారు, అనంతరం వికలాంగుల అధ్యక్షుడు మాట్లాడుతూఆగష్టు 5 న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని సదస్సు విజయవంతానికై జిల్లా లోని వికలాంగులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపుని చ్చారుఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ వికలాంగుల అధ్యక్షుడు ఆది మూలం సతీష్ గుప్తా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మాదిగ,రామగల్ల శివానందం మాదిగ, మిద్దింటి పౌలు, బూమి గారి రాజు, నీరుడి నాగరాజు ఎండీఖదీర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యాసంస్థల బంద్ విజయవంతం..

**సూర్య- నవీపేట్**

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతం అయింది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గల విద్యాసంస్థలు విద్యార్థి సంఘాల పిలుపుమేరకు బంద్ కు సహకరించడంతో తరగతుల నిర్వహణ సాధ్యపడలేదు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి గోవింద నాయక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం బాధాకరమని. 8 వేల కోట్ల పై చిలుకు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు



అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు 150 కోట్లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం సరైనది కాదని వెంటనే బకాయిలను విడుదల చేయాలని అన్నారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని, సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన మెనూ అమలు చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ తో పాటు జిల్లా నాయకులు విగ్నేష్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మరియు పి డి ఎస్ యు నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక దిగుబడులు.

### - ఉద్యానవన శాఖ అడిషనల్ డైరెక్టర్ సరోజినీ దేవి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లోబుధవారం ఉద్యానవన శాఖ అడిష నల్ డైరెక్టర్ కామారెడ్డి జిల్లా సూపర్వైజరి సరోజినీ దేవి కామారెడ్డి జిల్లాను సందర్శించి కలెక్టరెట్ లో మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలవడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ లోని ఉద్యానవన శాఖ కార్యాలయంలో ఉద్యాన అధికారులతో జిల్లాలో ఆయిల్ పామ్ సాగుపై సమీక్ష తీసుకోవడం జరిగింది. రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గుచూపేలా ఉద్యానవన, ఆయిల్ ఫెడ్ చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే MIDH(సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్)RKVY( రాష్ట్రీయ కృషి వికాస్ యోజన), NMEO( నేషనల్ మిషన్ ఫార్ ఎడిబుల్ ఆయిల్స్) మరియు డ్రిప్ పథకాల మీద సమీక్ష నిర్వహించారు. ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున రాయితీ లను రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### గజమాలతో సత్కారం.. రక్తదాన శిబిరాలు.

**సూర్య- బాన్సువాడ.**



ఉమ్మడి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలపడానికి పెద్ద ఎత్తున బాన్సువాడకు తరలివచ్చారు. ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భాస్కర్ రెడ్డి తల్లిదండ్రులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, పుష్పలు ఆయనను ఆశీర్వదించారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ శుభాకాంక్షలు తెలియజేశారు. బాన్సువాడ పట్టణంలోని ఆయన నివాసం వద్ద నాయకులు, కార్యకర్తలు,అభిమానులు క్రేన్ సహాయంతో గజమాలతో సత్కరించి జన్మధిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపి ,ప్రతి ఒక్కరికి పేరుపేరునా భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నాయకులు, కార్యకర్తలు, భాస్కర్ రెడ్డి అభిమానులు రక్తదానం చేశారు. వేలాది మంది అభిమానులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలపడానికి బాన్స్వాడలోని ఆయన నివాసానికి పెద్ద ఎత్తున రావడంతో పండగ వాతావరణం నెలకొంది.



## మాజీ డిసిసిబి చైర్మన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్

**సూర్య నిజాంసాగర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కి మహమ్మద్ నగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం బాన్సువాడలోని పోచారం భాస్కర్ రెడ్డి స్వగృహంలో ఆయనకు శాలువా కప్పి సన్మానించి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తదిత రులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హోంగార్డ్.

**సూర్య మోపాల్,**



పురటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు హోంగార్డ్ జీవన్ సింగ్ మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే, నగరంలోని వీక్లీ మార్కెట్ లో పురటి నొప్పులతో బాధపడుతున్న మహిళను గమనించి వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించారు. అప్పడికే తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్న సదరు మహిళను చూసి స్థానిక మహిళలను పిలిపించారు. దీంతో ఆమె రోడ్డు పక్కనే పండంటి మగ బిడ్డకుజన్మనిచ్చింది. అంబులెన్స్ రావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. స్థానికులు హోంగార్డ్ జీవన్ సింగ్ ను అభినందించారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వైద్యారోగ్య శాఖ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులు, పీ.హెచ్.సీ ల పనితీరును వైద్యాధికారులతో సమీక్షించారు. ఆయా కార్యక్రమాల అమలు తీరు, సాధించిన పురోగతిపై సమీక్ష జరిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని కలెక్టర్ సూచించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విరివిరిగా నిర్వహించాలని, పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండా చికిత్స చేయించుకునేలా పక్కాగా



పర్యవేక్షణ జరపాలన్నారు. వారికి ఆరు నెలల పాటు పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నియంత్రించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విష జ్వరాలు వంటివి సోకితే, పరిసర ప్రాంతాల వారికి కూడా రక్త పరీక్షలు నిర్వహించాలని, పారిశుధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాలలో విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్కానింగ్ సెంటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ, లింగ నిర్ధారణ పరీక్షలు జరుగకుండా నిఘా ఉంచాలని, ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. మాతా శిశు మరణాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని చిన్నారులకు నిర్ణీత వ్యాక్సిన్ లు ఇచ్చేలా చూడాలన్నారు. అలాగే, గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి తగు వైద్య సేవలు అందిస్తూ సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, వైద్యారోగ్య శాఖ అదనపు డైరెక్టర్ అమర్ సింగ్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కర్షక్ బీఈడీ విద్యార్థులు చూపిన ప్రతిభ ఎంతో గొప్పది

**- తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇటీవల తెలంగాణ యూనివర్సిటీ నిర్వహించుకున్న స్నాతకోత్సవంలో వరుసగా ఐదు సంవత్సరాలు తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన 2015 2016 2017 2018 2019 సంవత్సరాలకు గాను వరుసగా 5 బంగారు పథకాలను అందుకొని కామారెడ్డి జిల్లా పేరు ను యూనివర్సిటీ స్థాయిలో అగ్ర పథాన నిలిపి జిల్లాకే గర్వకారణమై జిల్లాకు గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చినకర్షక్ బి యి డి కళాశాల విద్యార్థుల ను తెరవే జిల్లా అధ్యక్షులు బుధవారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో మెమొంటో శాలువా ప్రశంసా పత్రం బంగారు పతకంతో అభినందించారు ఈ సందర్భం గా మాట్లాడుతూ వరుసగా ఐదు సంవత్సరాలు తెలంగాణ యూనివర్సిటీలో ప్రథమంగా నిలిచి బంగారు పథకాలను సాధించి కామారెడ్డి జిల్లాను గొప్ప పేరును తీసుకువచ్చిన సందర్భంగా విద్యార్థులను అభినందిస్తున్నామని అన్నారు క్రమశిక్షణలో పోటీ విజయాలలో మేటిగా నిలిచి




బంగారు పథకాలను సాధించిన బీఈడీ కళాశాల విద్యార్థులు స్వాతి నాగరాణి నవ్య సౌందర్య లోహిత తెలంగాణ యూనివర్సిటీ లో ఇటీవల నిర్వహించిన ద్వితీయ స్నాతకోత్సవంలో విజయ దుందుభి మోగించారన్నారు ఇంతకుముందు ఎన్నోసార్లు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈ కళాశాల ఎన్నో బంగారు పథకాలను సాధించినప్పటికీ వరుస స్థాయిలో ఐదు బంగారు పతకాలు కళాశాల విద్యార్థులు సొంతం చేసుకోవడం తెలంగాణ యూనివర్సిటీ చరిత్రలో చెప్పుకోదగ్గ అంశం గా గఫూర్ శిక్షక్ పేర్కొన్నారు. ఈ కళాశాల తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర కూడా ఎంతో గొప్పదని అన్నారుఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలోగవర్నర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదగా వరుసగా ఐదు సంవత్సరాలకు గాను ఐదుగురు విద్యార్థులు బంగారు పథకాలను అందుకోవడం విద్యార్థుల క్రమశిక్షణ అధ్యాపకుల నిబద్ధతతో కూడిన బోధన కళాశాల పనితీరు, ఫలితంగా కర్షక్ బీఈడీ కళాశాలకు ఐదు పథకాలు సొంతమయ్యాయని విలువలతో కూడిన విద్య ఛాత్రో పాధ్యాయులు రేపటి సమాజంలోకి వెళ్లి నేర్పించాల్సిన అంశాలు ఈ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా రూపుదిద్దబడి సమాజ సేవలో భాగస్వాములు అవుతుండడం ఎంతో ప్రశంసనీయ విషయమన్నారు ఈ కళాశాల కామారెడ్డి కె ఒక ఆణిముత్యంగా నిలుస్తుండడం హర్షనీయమన్నారు ఈ కళాశాల చేస్తున్న సేవ విద్యార్థుల ప్రతిభను గుర్తించి అభినందించామని అన్నారుఈ అభినందన కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక ప్రతినిధులు పీతాంబర్ నాగభూషణం.చంద్రకాంత్ రామచంద్రం శ్యామ్ కుమార్ మౌర్య రవీందర్ కొడి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య మాక్లూర్**



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండల ఉపతహసిల్దార్ పద్మాలతకు బుధవారం వినతి పత్రం అందజే శారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో తీవ్ర నిర్లక్ష్యం,అధికారులకు పలు మార్లు విన్నపి ంచిన స్పందించకపోవడం దురుణమని వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని దశల వారీగా ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాజారాం,జనార్ధన్,కపిల్ దేవ్, పాల్గొన్నారు.

## గ్రామాల్లో రేషన్ కార్డులను పంపిణీ

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని మంగళూరు నర్సింగరావు పల్లి గ్రామాల్లో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ లు బుధవారం పంపిణి చేశారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, తహసిల్దార్ బిక్షపతి, స్థానిక నాయకులు చాకలి సాయిలు, ఆగమయ్య జగన్, రమేష్ గౌడ్ లతోపాటు లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై దిశ నిర్దేశం....!

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి..!**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానాల లక్ష్మారెడ్డి బుధవారం హాజరయ్యారు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాష్ట్ర పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఆదేశాల మేరకు మండల సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల గురించి సంస్థాగతంగా పార్టీ అన్ని విధాలుగా కార్యకర్తలకు పోటీ చేసే పోటీదారులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎంపిటిసి మండల స్థానాల్లో మెజారిటీ స్థానాలు గెలిచి ఎల్లారెడ్డి ఎంపీపీ , జడ్పిటిసి స్థానాలను బిజెపి కైవసం చేసుకోవాలని ఆ దిశగా కార్యకర్తలు నాయకులు అందరం కలిసి పని చేయాల్సిందిగా దిశా నిర్దేశం చేశారు, కామారెడ్డి జిల్లా మొత్తంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా పరిషత్ చైర్మన్ కొట్టే విధంగా జెడ్పిటిసి స్థానాలు గెలవాలని జిల్లా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ఎస్ ఎన్ రెడ్డి, మండల అధ్యక్షులు నర్సింలు, రాష్ట్ర నాయకులు బత్తిని దేవేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, మాజి ప్రధాన కార్యదర్శి నరేష్ పికె, ప్రధాన కార్యదర్శి అశోక్, మహేందర్, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, బద్దుల రాములు, కార్యదర్శులు సుభాష్, సరీచంద్, సాయిలు, పట్టణ ప్రధాన కార్యదర్శి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు, సీనియర్ నాయకులు రాజు,నందు, రాకేష్, మ్యాతరి సాయిలు, సత్యం, సాయిబాబా, పోచయ్య, వడ్ల సాయిలు, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు మ్యాథరిసుజాత శ్రీనివాస్,,వివిధ బాధ్యతలు కలిగిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బిజెపి పార్టీ గెలుపు దిశగా కార్యకర్తలు పని చేయాలి

**-ఎన్నికల ప్రబారి ఆకుల విజయ**

**సూర్య,లింగంపేట్**



రాబోయే స్థానిక సంస్థల్లో బిజెపి పార్టీ గెలుపు దిశగా కార్యకర్తలు పని చేయాలని జెడ్పిటిసి, ఎంపిటిసి,ఎన్నికల ప్రబారి ఆకుల విజయ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు సూచించారు.ఆమె బుధవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు మోడీ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ఇచ్చినటువంటి ప్రతి ఒక్క రూపాయి గురించి గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు తెలియజేయాలన్నారు.13 ఎంపీటీసీలు, ఒక జెడ్పిటి స్థానంలో బిజెపి మాత్రమే విజయం సాధించాలని పేర్కొన్నారు.బిజెపి చేసినటువంటి అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇచ్చినటువంటి బడ్జెట్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల బిజెపి అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్,ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల మండల కన్వీనర్ మహారాజుల మురళి,జిల్లా కార్యవర్గ సభ్యుడు జిక్నాని దత్తు రాములు,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచందర్ చారి,జిల్లా మహిళా మోర్చా నాయకురాలు పెద్ది సంగీత,బిజేవైఎమ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రజనీకాంత్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు ఆంద్యాల ఉదేశ్,కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజారాం బాలయ్య, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు గొల్ల సాయిలు,బిజెపి నాయకులు దూరిశెట్టి రవి,అనిల్ కుమార్,మాసుల శ్రీనివాస్,వడ్ల ఎల్లేషం,కత్తూరి కిషన్,నారాయణ, సాలె నారాయణ, మోతే తెనుగు మల్లయ్య, రాయిని శ్రీకాంత్,బూత్ కమిటీ అధ్యక్షుడు బొల్లు గణేష్, మల్లన్న,రాజిరెడ్డి,సున్నం రాజు,రవి,దాసరి సాయిలు,రాకేష్,శ్రీకాంత్,బూత్ కమిటీ అధ్యక్షుడు బొల్లు గణేష్, మల్లన్న, రాజిరెడ్డి, సున్నం రాజు,రవి, దాసరి సాయిలు, రాకేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలో సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరిచేందుకే టి గేటు

**సూర్య,కామారెడ్డి ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన టీ గేటు యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించేందుకే నని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కల్పిం చడం అనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం టీ గేటు తీసుకువచ్చిందన్నారు .ఆధునికని అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వ ఐటిఐల అడ్వాన్స్ టెక్నాలజీని ఏటిసి మార్చిందన్నారు. తాజాగా తెలంగాణ గెట్ ఫర్ అడాప్ట్ యు ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ టీ గెట్ తీసుకువచ్చింది పేర్కొన్నారు.దీని ద్వారా ఐటిఐ ఏటీసి ప్రాంగణ నియామకాల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాల వారీగా అన్ని రకాల పరిశ్రమలు ఐటిఐ/ఏటీసీలో అవగాహన ఒప్పందం ఎంఓయు ఒప్పందం కుదుర్చుకోవాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం సదరు అప్రెంటి షిప్ విద్యార్థులు,అప్లికేషన్ ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవచ్చు అన్నారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ లో భాగంగా కళాశాలలో మౌలిక వసతులు కల్పించుకోవచ్చన్నారు. కామారెడ్డి జిల్లాలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఐటిఐ బిచ్కుంద ,తాడువాయి లో కలవన్నారు. తెలంగాణ ఉపాధి శిక్షణ విభాగం ప్రభుత్వ ఐటిఐలు అలాగే కొత్తగా అప్గ్రేడ్ చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఏటిసి వివిధ ట్రేడ్లలో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించబడతాయని దీనికి సంబంధించిన వెబ్సైట్ అప్లై చేసుకోవచ్చన్నారు.

